# పత్రికా ప్రకటన

తేది.09.09.2017.

## పదవీ విరమణ చేసిన మహిళా హోంగార్డుకు, హోంగార్డుల ఒకరోజు వేతనం రూ.4,09,200/-ల ఆర్థిక సహాయం

విజయవాడ నగరంలో పనిచేస్తున్న హోంగార్డులలో ఎవరైనా పదవీవిరమణ చేసిన వారికి ప్రభుత్వం నుండి ఎటువంటి ఆర్థిక సహాయం ఉండదు. దీని వలన పదవీవిరమణ చేసిన హోంగార్డు కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఆ కుటుంబాల వారు ఇబ్బందులు పడకుండా ఉండటానికి నగరంలో పనిచేస్తున్న హోంగార్డులు అందరూ కలిసి స్వచ్ఛందంగా వారికి వచ్చే వేతనంలో ఒక రోజు వేతనాన్ని పదవీవిరమణ చేసిన వారి కుటుంబానికి అందించేందుకు గత కొంతకాలంగా హోంగార్డు అసోషియేషన్ కృషి చేస్తుంది. ఈ ప్రయత్నాన్ని నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతంసవాంగ్ ఐ.పి.ఎస్. గారికి తెలియజేయగా సహృదయంతో అంగీకరించి, అనుమతి ఇవ్వడం జరిగింది.

ఈ నేపథ్యంలో ఒన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తూ ది.29.06.2017న పదవీ విరమణ చేసిన మహిళా హోంగార్డ్ శ్రీమతి బి.స్వర్ణకుమారి (హెచ్.జి. నెం. 653)కి రూ.4,09,200/-ల నగదు చెక్కును పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారు అందజేయడం జరిగింది.

కార్యక్రమంలో విజయవాడ జాయింట్ పోలీస్ కమీషనర్ శ్రీ బి.వి.రమణకుమార్ ఐపిఎస్ గారు, హోంగార్డు కమాండెంట్ శ్రీ పి.ప్రకాశరావు, డిఎస్‌పి శ్రీ రామకృష్ణ, హోంగార్డు అసోషియేషన్ అధ్యక్షులు శ్రీ వి.శేషాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

-- xx --